## బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తికి 20ఏళ్ల జైలు

గణపురం, అక్టోబర్ 16 : మండలంలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించి బ్లాక్‌మెయిల్ చేసిన నిందితుడు కీర్తి నరేశ్‌కు భూపాలపల్లి కోర్టు 20 ఏళ్లు జైలు శిక్ష విధించినట్లు ఎస్సై మచ్చ సాంబమూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. గత సంవత్సరం సెప్టెంబర్‌లో గాంధీనగర్ గ్రామానికి చెందిన కీర్తి నరేశ్ అదే గ్రామానికి చెందిన బాలికతో అసభ్యకరంగా ప్రవర్తిస్తూ, సెల్ఫీ ఫొటోలు దిగి, బ్లాక్‌మెయిల్ చేసి, చాటింగ్ చేయాలని వేధిస్తూ, లేకుంటే తనతో దిగిన ఫొటోలు యూట్యూబ్, వాట్సాప్‌ల్లో అప్‌లోడ్ చేస్తానని భయభ్రాంతులకు గురి చేశాడు. అంతటితో ఆగకుండా లైంగికంగా వాడుకున్నాడని బాలిక తండ్రి పోలీసులు ఫిర్యాదు చేశాడు. అప్పటి ఎస్సై మ్యాక అభినవ్ కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. అనంతరం చిట్యాల సీఐ పూర్తి స్థాయిలో విచారణ జరిపి కోర్టులో ఆధారాలు రుజువు చేయగా జడ్జి పీ నారాయణబాబు నిందితు డు నరేశ్‌కు 20 ఏండ్ల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై సాంబమూర్తి తెలిపారు. పీపీ విష్ణువర్ధన్‌రావు కోర్టులో వాదన వినిపించగా చిట్యాల సీఐ వేణుచందర్, గణపురం ఎస్సై మచ్చ సాంబమూర్తి, కోర్టు కానిస్టేబుల్ శ్వేత సాక్షులను కోర్టులో హాజరుపరిచారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**మీ ఆదాయం, మీ చేతుల్లో**
★అందరు ఉన్న స్థితి నుండి ఉన్నతి స్థితికి చేరాలనుకునే వారికి శుభవార్త, పార్ట్/ ఫుల్ టైం పనిచేస్తూ నేలకు 50 వేల నుండి 1లక్ష వరకు సంపాదించుకునే అవకాశం. సంప్ర: 9848931457.
NTW-00

**WANTED**
jobs Apply Now!
★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501

**HMDA అప్రూవ్డ్ ప్లాట్లు**
★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

**CHANGE OF NAME**
★I, Almin, Abuwani, S/o. Madat Ali Abuwani, H.No. 8-8-54, Khojamohalla, Warangal-506002, Changed my name and shall hereafter be known as Almin Madat Ali Abuwani.
NT-6211

**VEHICLES FOR SALE**
TATA ACE FACE LIFT HT/ USED/ 2017 TS29T1839, ASHOK LEYLAND DOST RLS FSD BS IV/ USED/ 2017 TS07UE2970, HONDA CB SHINE/ NEW/ 2019 TS03EW7996, BAJAJ PULSAR NS 200/ NEW/ 2020 TS03ALTR9057, BAJAJ PULSAR NS 125/ NEW/ 2022 TS24KTR6264, HONDA CB SHINE DISC/ NEW/ 2022 TS24JTR7747, YAMAHA MT 15/ NEW/ 2022 TS26G7492, Hero Glamour XTEC/ NEW/ 2022 TS25G1471, SUZUKI GIXXER/ NEW/ 2022 UR, HONDA ACTIVA 6G/ NEW/ 2022 TS24G7946, HONDA CB SHINE DISC/ NEW/ 2023 TS24LTR4357, HERO PASSION XTEC/ NEW/ 2022 TS24H2703, BAJAJ PULSAR 150 DTS-I (ABS)/ NEW/ 2020 TS03FD4919.
KANAKADURGA FINANCE LTD
Cell: 9100068945

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

# హస్తంలో అసంతృప్తి!


- తొలి జాబితాలో టికెట్ రాకపోడంతో తీవ్రనైరాశ్యంలో బలరాంనాయక్
- సీనియర్లను పట్టించుకోవడంలేదంటూ అలక
- మహబూబాబాద్ కాంగ్రెస్ శ్రేణుల్లో అయోమయం

మహబూబాబాద్, అక్టోబర్16 (నమస్తే తెలంగాణ) : హస్తం పార్టీలో అసంతృప్త జ్వాలలు రగులుతున్నాయి. టికెట్ రాని నేతలు తీవ్రనైరాశ్యంలో ఉండగా, కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో అయోమయం నెలకొంది. మహబూబాబాద్ అసెంబ్లీ స్థానం అధికారికంగా ఎవరికీ ప్రకటించనప్పటికీ పార్టీ శ్రేణుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ముఖ్యంగా కాంగ్రెస్ నుంచి మహబూబాబాద్ అసెంబ్లీ స్థానం ఆశిస్తున్న కేంద్ర మాజీ సహాయక మంత్రి, మహబూబాబాద్ మాజీ ఎంపీ బలరాం నాయక్ తీవ్ర అసంతృప్తిలో ఉన్నట్లు సమాచారం. తనకు టికెట్ దక్కదేమోనన్న అనుమానంతో హైదరాబాద్‌లోని మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్ ఇంట్లో బలరాంనాయక్‌తోపాటు వరంగల్ మాజీ ఎంపీ రాజయ్య సమావేశమైనట్లు తెలిసింది. కాంగ్రెస్ పార్టీలో సీనియర్లమైనా అధిష్ఠానం రాష్ట్రం నాయకత్వం తమను పట్టించుకోకుండగా, ఇష్టారాజ్యంగా టికెట్ల కేటాయింపు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. వచ్చే నెలలో జరిగే శాసనసభ ఎన్నికల్లో తమకు ఎమ్మెల్యే అభ్యర్థులుగా టికెట్లు ఇవ్వాలని అధిష్ఠానానికి దరఖాస్తు చేసుకున్న ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. గిరిజన బిడ్డగా, మాజీ కేంద్రమంత్రిగా, మాజీ ఎంపీగా పనిచేసిన తన లాంటి సీనియర్ నాయకులకు టికెట్లు ఇవ్వకుంటే.. ఇంకెవరికి ఇస్తారని బాహాటంగానే విమర్శిస్తున్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బలరాంనాయక్, మురళీనాయక్ టికెట్ ఆశిస్తుండగా, అభ్యర్థి విషయంలో స్పష్టత లేక కాంగ్రెస్ శ్రేణులు అయోమయానికి గురవుతున్నారు. ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా పార్టీ పరిస్థితి మారింది. బలరాంనాయక్ 2018 ఎన్నికల్లో మహబూబాబాద్ అసెంబ్లీ నుంచి, 2019లో మహబూబాబాద్ పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలైయ్యారు. ఈసారి టికెట్ ఇస్తే కచ్చితంగా గెలిచి చూపిస్తానని ధీమా వ్యక్తం చేస్తున్నప్పటికీ అధిష్ఠానం మొగ్గు చూపడం లేదనే వాదన బలంగా వినిపిస్తున్నది. టికెట్ రాదన్న సమాచారం తెలుసుకున్న బలరాంనాయక్ తీవ్రఅసంతృప్తిలో ఉన్నారు. ఒకవేళ టికెట్ దక్కకుంటే తన అనుచరులతో సమావేశమై భవిష్యత్ కార్యాచరణ సిద్ధం చేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.



# ‘పొన్నాల’కు కేసీఆర్ సాదర స్వాగతం

- బీఆర్‌ఎస్‌లో చేరిన టీ-పీసీసీ మాజీ చీఫ్ పొన్నాల లక్ష్మయ్య
- స్వయంగా గులాబీ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్న అధినేత కేసీఆర్
- ఇద్దరు బీజేపీ మున్సిపల్ కౌన్సిలర్లు సహా 16 మంది కాంగ్రెస్ ముఖ్యనేతలు బీఆర్‌ఎస్‌లోకి
- ఎన్నికల వేళ జనగామలో గులాబీ జోష్



సభావేదికపై మాట్లాడుతున్న టీ-పీసీసీ మాజీ చీఫ్ పొన్నాల లక్ష్మయ్య, వేదికపై సీఎం కేసీఆర్, మంత్రులు ఎర్రబెల్లి, సత్యవతి, ఎమ్మెల్సీ సిరికొండ, ఎమ్మెల్యేలు తాటికొండ, ముత్తిరెడ్డి, అభ్యర్థి పల్లా

జనగామ, అక్టోబర్ 16 (నమస్తే తెలంగాణ) : టీ-పీసీసీ తొలి అధ్యక్షుడు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య సోమవారం జనగామ ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్‌ఎస్‌లో చేరారు. హైదరాబాద్ నుంచి సీఎం కేసీఆర్ వెంట హెలికాప్టర్‌లో వచ్చిన పొన్నాలను సభా వేదికపై పక్కనే కూర్చోబెట్టుకొని తొలుత గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. జనగామ మున్సిపల్ బీజేపీ ఫ్లోర్ లీడర్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, మరో బీజేపీ కౌన్సిలర్ బొట్ల శ్రీనివాస్, మెడికల్ కౌన్సిల్ రాష్ట్ర వైస్ చైర్మన్, పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యుడు సీహెచ్ రాజమౌళి, జనగామ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్, సీనియర్ నాయకులు, చేర్యాల మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వకుళాభరణం నర్సయ్య పంతులు, కాంగ్రెస్ మైనార్టీ సెల్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ మహ్మద్ ఇక్బాల్, నర్మెట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగిటి అంజ య్య, జనగామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ మాజీద్, కొమురవెల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బుడిగె గురువయ్యగౌడ్, నర్మెట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, వెల్దండ సర్పంచ్ నర్ర రమణారెడ్డి, జనగామ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎర్రమల్ల లక్ష్మణ్, చేర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగమల్ల శ్రీనివాస్, చేర్యాల మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు, దానంపల్లి సర్పంచ్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, చేర్యాల మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు కుర్రపాటి మధు, కిసాన్ సెల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సల్తాన్ గోవింద్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు సరాబు మధు, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు సౌడ మహేశ్, జనగామ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రావుల రాజేశ్‌గౌడ్‌ను పొన్నాల లక్ష్మయ్యతోపాటు సీఎం కేసీఆర్ స్వయంగా గులాబీ కండువాలు కప్పి పార్టీలో చేర్చుకున్నారు.

**జనగామ బీఆర్‌ఎస్‌లో కొత్త ఊపు..**

హైదరాబాద్ నుంచి సీఎం కేసీఆర్ వెంట హెలికాప్టర్‌లో వచ్చిన పొన్నాల జనగామ ప్రజాఆశీర్వాద సభలో అధినేత సమక్షంలో గులాబీ కండువా కప్పుకోవడంతో నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీకి కొత్త ఊపు వచ్చింది. ఆయనతోపాటు వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేతలు సహా జనగామ మున్సిపల్ బీజేపీ ఫ్లోర్‌లీడర్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, బీజేపీకి చెందిన మరో కౌన్సిలర్ బొట్ల శ్రీనివాస్ కూడా గులాబీ తీర్థం పుచ్చుకోవడంతో కాంగ్రెస్, బీజేపీలో కలకలం రేపుతున్నది. కాంగ్రెస్‌లో 45 ఏళ్లసుదీర్ఘ రాజకీయ అనుబంధం ఉన్న పొన్నాల టీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సహా ఏఐసీసీ పెద్దల తీరుపై అసహనంతో పార్టీకి రాజీనామా చేసి తిరిగి ఆయన గతంలో ప్రాతినిధ్యం వహించిన జనగామ గడ్డపైనే అధినేత కేసీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరడం రాజకీయ ప్రకంపనలు సృష్టించింది. నవంబర్‌లో ఎన్నికలున్న తరుణంలో పొన్నాల సహా బీ జేపీ సీనియర్ నాయకులు చేరడంతో బీఆర్‌ఎస్ అభ్యర్థికి పల్లా రాజేశ్వర్‌రెడ్డికి అదనపు బలం చేకూరినట్లయింది.

# ప్రతి ఒక్కరూ నియమావళిని పాటించాలి

**కలెక్టర్ కే శశాంక**

మహబూబాబాద్, అక్టోబర్ 16 : ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని పాటించాలని కలెక్టర్ కే శశాంక ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలిసి ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా ప్రింటింగ్ అండ్ పబ్లికేషన్స్ యాజమాన్య ప్రతినిధులు ఎన్నికల నియమావళిని పాటించాలన్నారు. ఎన్నికల కరపత్రాల ముద్రణకు సంబంధించి కచ్చితంగా జిల్లా పౌరసంబంధాల అధికారి ద్వారా అనుమతి పొందాలన్నారు. ఎన్నిపత్రాలు, ఎవరి కోసం ప్రింటింగ్ చేస్తున్నారో వివరాలను తప్పనిసరిగా చెప్పాలన్నారు. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంసీసీ నోడల్ అధికారి నర్మద, ఎన్నికల వ్యయ నిర్వాహకుడు, డీసీవో ఖుర్షీద్, మహబూబాబాద్, మరిపెడ, తొర్రూరు మండలాల ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులు పాల్గొన్నారు.


ప్రింటింగ్‌ప్రెస్ నిర్వాహకులతో మాట్లాడుతున్న కలెక్టర్ శశాంక